క్లుప్తంగా

రేకొండలో వైద్యశిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

చిగురుమామిడి: మండలంలోని రేకొండ గ్రామంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ×ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్–సునన్న ఫౌండేషన్, శ్రీనివాస విజన్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 327మందికి రక్త, బీపీ, షుగర్, ఎక్స్‌రే, ఈసీజీ, కంటి, దంత పరీక్షలు చేశారు. కళ్లద్దాలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వృక్షప్రదాత జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి పరీక్షలు చేసుకున్నారు. క్యాంపు కో ఆర్డినేటర్ జయరాజు, ఎలీషా, కార్యదర్శి అజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ రజిత, వైద్యులు వాణి, భరత్, అజయ్, మనోజ్ఞ, సంపత్ పలువురు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

హుజూరాబాద్: హుజూరాబాద్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కోడెం కనకయ్యను ప్రజాసంఘాల నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీఐ జిల్లా కన్వీనర్ గూడూరి స్వామి రెడ్డి (లోక్‌సత్తా) మారపల్లి శ్రీనివాస్, చందుపట్ల జనార్దన్, తులసి లక్ష్మణ మూర్తి, జ్యోతిరాణి తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి

గంగాధర: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, ఒత్తిడి నివారణపై బుధవారం ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ పృథ్వీరెడ్డి అవగాహన కల్పించారు. చదువుతోపాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సత్యనారాంజనేయ, డాక్టర్ శ్వేతారాణి, వైద్య సిబ్బంది పోచయ్య, నాగేశ్వర్‌రావు,రాజేందర్ రాజు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక జీపీ కోసం వినతి

గంగాధర: మండలంలోని కొండన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని న్యాలకొండన్నపల్లి రెవెన్యూ గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కలెక్టర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు బుధవారం వినతిపత్రం అందజేశారు. కొండన్నపల్లికి న్యాలకొండన్నపల్లి రెండు కిలోమీటర్ల దూరంలో ఉందని, కురుమపల్లితో కలిపి జీపీగా ఏర్పాటు చేయాలని విన్నవించారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

శంకరపట్నం: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని టీజీఎన్‌పీడీసీఎల్ చైర్మన్ వేణుగోపాలచారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆముదాలపల్లి సబ్‌స్టేషన్ ఆవరణలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. వినియోగదారులు, రైతులు వారి సమస్యలను విన్నవించారు. విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంపై కొంతమంది రైతులు చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. వేణుగోపాలచారి మాట్లాడుతూ.. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని అన్నారు. క్షేత్రస్థాయిలో ట్రాన్స్‌ఫార్మర్లు, లూజ్‌లైన్లు, విరిగిన స్తంభాలు, లోవోల్టేజీ, ఇతర సమస్యలు పరిశీలించాలని ఏఈ కుమారస్వామికి సూచించారు. సభ్యులు సురేందర్, చరణ్‌దాస్, ఏడీ శ్రీనివాస్, డీఈ లక్ష్మారెడ్డి, ఏఈలు సంపత్‌రెడ్డి, వీరాచారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మానకొండూర్ అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



వ్యాపారులు, గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్: మానకొండూరు రెండేళ్లుగా అభివృద్ధిలో కుంటుపడిందని గ్రామ అభివృద్ధికి ప్రజలు వ్యాపారస్తులు సహకరించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. అభివృద్ధిపై గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే, మండల ప్రత్యేక అధికారి డీఆర్డీఏ పీడీ శ్రీధర్, ఎంపీడీఓ వరలక్ష్మి, ఎంపీవో, ఆర్–బి, ఎలక్ట్రిసిటీ ఏఈలు పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు, వ్యాపారస్తులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ చెత్తాచెదారం, మురుగునీరు, పిచ్చిమొక్కలతో అధ్వానంగా ఉందని, అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుదామన్నారు. కరీంనగర్– వరంగల్ ప్రధాన రహదారికి ఇరువైపులా 45 ఫీట్ల లోపు అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలు స్వచ్ఛందంగా తొలగించాలని సూచించారు. వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనల మేరకు ట్రేడ్ లైసెన్స్ తీసుకొని ప్రభుత్వానికి సహకరించాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

వీణవంక: మండలంలోని మామిడాలపల్లి, ఇప్పలపల్లి, చల్లూరు, కిష్టంపేట, లస్మక్కపల్లి, నర్సింగాపూర్, వల్భాపూర్, కనపర్తి, బేతిగల్ గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాల బాలకిషన్ రావు, మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుకతిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కట్కూరి మధుసూదన్‌రెడ్డి, బండ కిషన్‌రెడ్డి, మోరె సారయ్య, గొట్టిముక్కుల రవీందర్‌రావు తదితరులు ఉన్నారు.

రామడుగు బ్రిడ్జిని త్వరలో ప్రారంభిస్తాం



అధికారులతో బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యం

రామడుగు: మండల కేంద్రానికి సమీపంలోని మోతె వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు పూర్తి చేసి త్వరలో ప్రారంభోత్సవం చేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం అధికారులతో కలిసి బ్రిడ్జిని పరిశీలించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే బ్రిడ్జి నిర్మాణం ఆలస్యమైందన్నారు. బ్రిడ్జి నిర్మాణంలో భూమి కోల్పోతున్న బాధితులకు త్వరలో న్యాయం జరిగేలా చూస్తామన్నారు. బ్రిడ్జి ప్రారంభమైతే దాదాపుగా ఐదు మండలాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరీ, ఎస్సై సురేందర్, మాజీ ఎంపీపీలు వీర్ల నర్సింగరావు, జవ్వాజీ హరీశ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రంగన్న, నర్సింగ్‌బాబు, రాజశేఖర్ గౌడ్, నాగరాజు, బాపురాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ



రమేశ్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న అధ్యాపకులు

జమ్మికుంట: జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ రమేశ్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. హన్మకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయనశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న రమేశ్ బదిలీపై వచ్చారు. బోధన, బోధనేతర సిబ్బంది స్వాగతం పలికి పుష్పగుచ్ఛం, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజేంద్రం, కుమార్, శ్యామల, మాధవి, ఉమాకిరణ్, గణేశ్, రవి, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్. రవీందర్, సుష్మ, రవిప్రకాశ్, ప్రశాంత్, రమేశ్, అరుణ్‌రాజ్, సాయి, అనూష పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న సీఐ కిశోర్



హుజూరాబాద్‌లో టౌన్ సీఐ తిరుమల్..

బహుమతుల ప్రదానం

వీణవంక: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, నివారణపై విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు జమ్మికుంట రూరల్ సీఐ కిశోర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు.ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

హుజూరాబాద్: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని హైస్కూల్, బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ పర్యావసనాలు అంశంపై వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. హైస్కూల్‌కు చెందిన దత్తప్రియ ప్రథమ, నిహారిక ద్వితీయ, బాలికల పాఠశాలకు చెందిన రేష్మ తృతీయ స్థానంలో నిలిచారు. విద్యార్థులకు టౌన్ సీఐ తిరుమల్ బహుమతులు అందజేశారు.

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతిరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..		
12761:	తిరుపతి–కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్–కాజీపేట్–సిర్పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్–భద్రాచలం రోడ్ టూ బల్హర్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ హజరాయ్ నిజాముద్దీన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)–ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, బుధ, గురువారాలు)– ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్–కాజీపేట్ టూ బల్లార్షా	23.18 గంటలకు
12592:	యశ్వంత్‌పూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు
జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..		
12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్హర్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్–బల్హర్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్‌టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)– శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్ (మంగళ, శుక్ర)– లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–నిజాముద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్–బల్హర్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆది) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు

సాక్షి స్పందన



శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ గ్రామంలో బుధవారం తాగునీటి పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతు చేశారు. మంచినీటి పైప్‌లైన్ లీకేజీపై సోమవారం 'సాక్షి' లో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు జీపీ సిబ్బందితో లీకేజీకి మరమ్మతులు చేయించి మట్టి పోయించారు.

వాట్సప్ చేయండి.. మా ఫోన్ నంబర్: 87901 44227

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

దరఖాస్తుల ఆహ్వానం

రామడుగు: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో వాచ్‌ఉమెన్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి చెందిన మహిళలు, పదో తరగతి చదివినవారు అర్హులని రూ.8,710 వేతనం ఉంటుందన్నారు. ఈ నెల 19వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు ఎమ్మార్సీలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

చొప్పదండి: రుక్మాపూర్ శివారు కేజీబీవీలో అసిస్టెంట్ కుక్ ఖాళీగా ఉందని మండలానికి చెందిన మహిళలు ఏడో తరగతి ఉత్తీర్ణులైనవారు దరఖాస్తు చేసుకోవాలని, వేతనం రూ. 9,750 ఇవ్వనున్నట్లు ఎంఈవో వేణుకుమార్ తెలిపారు. మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో వాచ్‌ఉమెన్ పోస్టుకు పదో తరగతి చదివినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 19వ తేదీన సాయంత్రంలోపు ఎంఆర్సీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రేపు చొప్పదండి బంద్

చొప్పదండి: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా 16న చొప్పదండి పట్టణం బంద్‌కు హిందు సంఘాల ఐక్య వేదిక సభ్యులు పిలుపునిచ్చారు. పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలు, విద్యా సంస్థలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్, చిరు వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించి విజయవంతం చేయాలని వీహెచ్‌పీ మండల శాఖ అధ్యక్షుడు పడకంటి కృష్ణ కోరారు.

బంద్ ప్రశాంతం

జమ్మికుంట: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జమ్మికుంట పట్టణం బంద్‌కు కిరాణం, వ్యాపార, వర్తక సంస్థలు సహకరించాయి.

సంక్షిప్త వార్తలు

● రేషన్ బియ్యం పట్టివేత

జమ్మికుంట: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని బుధవారం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. గంగ్రపల్లి గ్రామం వద్ద పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ గ్రామానికి చెందిన చింతల ప్రసాద్ ఆటోలో 16 క్వింటాళ్లకు పైగా బియ్యాన్ని తరలిస్తుండగా కానిస్టేబుల్, హోంగార్డు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మానకొండూర్: అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ముగ్గురిని పట్టుకొని కేసు నమోదు చేశామని మానకొండూర్ సీఐ సదన్‌కుమార్ తెలిపారు. అన్నారం శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా పోచంపల్లి నుంచి సిరిసిల్ల వైపు టాటా మినీ వ్యాన్‌లో 25 క్వింటాళ్ల బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు.

● ఆయన కళ్లు సజీవం

జమ్మికుంట: మున్సిపల్ పరిధి మోత్కులగూడెం గ్రామానికి చెందిన తాటిగంటి భూమయ్య (68) మంగళవారం మృతిచెందాడు. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. వారి ఒప్పందంతో వరంగల్ ఎల్‌వీపీ టెక్నిషన్ నరేందర్ సహకారంతో కళ్లు సేకరించి హైదరాబాద్‌లో ఎల్‌వీపీఐ బ్యాంక్‌కు పంపించారు.

● రైతు హఠాన్మరణం

సైదాపూర్: మండల కేంద్రానికి చెందిన రైతు శ్రీనివాస్(45) బుధవారం హఠాన్మరణం చెందాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. పత్తి చేనుకు పురుగు మందు పిచికారీ చేస్తుండగా కిందపడిపోయాడు. హుజూరాబాద్ ప్రభుత్వసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు.

● మూడు రోజుల్లో రెండుసార్లు చోరీ

శంకరపట్నం: కేశవపట్నం శివారులో ఓ వ్యక్తి రేకులషెడ్డులో హోటల్ నిర్వహిస్తుండగా ఈ నెల 11న అర్ధరాత్రి రూ.10 వేలు దొంగిలించారు. రూ.5 వేలు విలువ చేసే చీరలు బీరువాలో పెట్టి మంగళవారం సాయంత్రం షెడ్డుకు తాళం వేసి ఇంటికివెళ్లగా చీరలు, ఇతర సామగ్రిని షెడ్డు వెనుక నుంచి చోరీ చేశారని బాధితులు వాపోయారు. పోలీసులకు సమాచారం అందించగా వివరాలు సేకరిస్తున్నారు.

● కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

హుజూరాబాద్: కరీంనగర్‌లో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో హుజూరాబాద్ విద్యార్థులు ప్రతిభ కనబరచగా బుధవారం టౌన్ సీఐ తిరుమల్ అభినందించారు. కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ మాట్లాడుతూ... ఎనిమిదేళ్ల విభాగంలో గౌసియా, ఫాతిమా, కటాస్‌లో గోల్డ్ మెడల్, తొమ్మిదేళ్ల విభాగంలో జున్ను శ్రీ, ప్రణవి కటాస్ విభాగంలో గోల్డ్ మెడల్, ఎనిమిదేళ్ల విభాగంలో, హుమేరాతస్ నిమ్ కటాస్‌లో గోల్డ్ మెడల్, 11 ఏళ్ల విభాగంలో ఎస్కే సదుల్లా బాబా సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ఆవరణంలో సీఐ మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసి సత్కరించారు.

● కిట్స్‌లో ఎన్‌సీసీ శిక్షణ

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో తెలంగాణ 9వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ శిక్షణ శిబిరం ప్రారంభం కాగా బుధవారం కామెడింగ్ ఆఫీసర్ డానియల్ లెటిజమ్ అధ్యక్షతన కళాశాల ఎన్‌సీసీ అధికారి కల్లెం రవీంద్రబాబు పర్యవేక్షణలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపకశాఖాధికారులు మాక్ డ్రిల్ నిర్వహించారు.

● సౌండ్ బాక్స్‌లు అందజేత

మానకొండూర్: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ బుధవారం స్పీకర్, సౌండ్ బాక్సులను అందజేశారు.

● స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేత

రామడుగు: మండలంలోని గుండి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు కరీంనగర్‌కు చెందిన రాఘవేంద్ర హాస్పిటల్ వైద్యాధికారి శరత్‌కుమార్‌రెడ్డి బుధవారం స్పోర్ట్స్ యూనిఫామ్స్, ఐడీ కార్డ్స్ అందజేశారు.

● మున్నూరుకాపుల సన్నాహక సమావేశం

జమ్మికుంట: పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో బుధవారం హుజూరాబాద్ నియోజకవర్గ మున్నూరుకాపుల సన్నాహక సమావేశం నిర్వహించారు. శ్రావణం చివరి వారంలో దుబ్బ మల్లన్న దేవస్థానంలో నిర్వహించే మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం కోసం సన్నాహక సమావేశం నిర్వహించామని పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ తెలిపారు.

మానసిక దివ్యాంగులకు అండగా ఉంటా

జమ్మికుంట: మానసిక దివ్యాంగుల పాఠశాలకు అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని సాయి మానసిక దివ్యాంగుల పాఠశాలను సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పాఠశాలకు కావల్సిన సాయం అందేలా చూస్తానన్నారు. విద్యాబుద్ధులు నేర్పుతున్న పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు బుచ్చి రాములు, సిబ్బందిని అభినందించారు. నాయకులు కోటి, సదానందం, సజ్జద్, భాస్కర్‌ఉన్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని బాలికల పాఠశాలలో వాటర్ ప్యూరిఫైర్‌ను ప్రణవ్ ప్రారంభించారు. పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తే బహుమతులుంటాయని, ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యంగల టీచర్లు ఉంటారని, కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి చేస్తుందని, విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు మంచి బాటలు వేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. హెచ్‌ఎం తిరుమల, టీచర్లు ఈశ్వర్‌రెడ్డి, సారయ్య, స్వామిరావు, మారుతిప్రసాద్, ఆసియా, రోజా, అర్చన శుక్లా, నాయకులు బాబు, కిరణ్, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.



బహుమతులందిస్తున్న ఎస్సై కిరణ్‌రెడ్డి, హెచ్‌ఎం

విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

చొప్పదండి: సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రకాశ్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో సైబర్ నేరాలు, డ్రగ్స్‌వల్ల కలిగే నష్టాలపై బుధవారం అవగాహన కల్పించారు.

చిగురుమామిడి: మండలంలోని పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పోలీసులు మాదకద్రవ్యాలు–ప్రభావాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు బహుమతులు ప్రదానం చేస్తామని తిమ్మాపూర్ సీఐ కె స్వామి, చిగురుమామిడి ఎస్సై బి రాజేశ్ తెలిపారు.

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్‌నేరాలు, మత్తుపదార్థాలపై విద్యార్థులకు కేశవపట్నం ఎస్సై రవి అవగాహన కల్పించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

గన్నేరువరం: మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగం, అనర్థాలపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గన్నేరువరం, జంగపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్యార్థులు, యువత మత్తుకు బానిస కావద్దని, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని ఎస్సై తాండ్ర నరేశ్ సూచించారు.



గన్నేరువరంలో వ్యాసరచన పోటీలు

గంగాధర: మండలంలోని ఒద్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల దుష్పరిణామాలపై ఎస్సై కిరణ్‌రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

అక్షరాభ్యాసం, సీమంతం

గంగాధర: మండలంలోని గర్షకుర్తి అంగన్‌వాడీ కేంద్రంలో చేరిన 16 మంది చిన్నారులకు బుధవారం అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమానికి హాజరైన సీడీపీవో కస్తూరి మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో విద్య అందించడంతో పాటు చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నామని, అంగన్‌వాడీ టీచర్లకు ప్రీస్కూల్ విద్యపై శిక్షణ ఇచ్చామని మూడు నుంచి ఆరేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వినయ్ ఏసీడీపీవో నర్సింగరాణి, సూపర్‌వైజర్ రేణుక, అంగన్‌వాడీ టీచర్లు ఎల్లమ్మ, పద్మ, లక్ష్మి, ఉదయ, ఆశావర్కర్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: అమ్మ భగవాన్ జన్మదినం పురస్కరించుకొని మామిండ్లవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు కల్లెపల్లి రమాదేవి, మారపల్లి సుశీల, సీడీపీఓ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న సీడీపీవో కస్తూరి, సీమంతం చేస్తున్న హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక